

**వాగుమడుగులో ఇంటింటికి మన కందుల ప్రచార కార్యక్రమం**

RK అగ్నిన్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 05 ఆదివారం సంపుటి : 28 సంచిక : 108

# మీ సేవకునిగా పని చేస్తా... ఓటు వేసి ఆశీర్వదించండి



- సీఎం జగనన్నతోనేపేదల తలరాతలు మారుతాయి
- మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం
- మార్కాపురం వైఎస్సార్సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు

అగ్ని న్యూస్, మార్కాపురం:

ఈ నెల 13 న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ సేవకునిగా పని చేస్తానని, మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి,ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం మార్కాపురం మండలంలోని బొందలపాడు, ఎస్సీకాలనీ, బొడిచెర్ల, బొడిచెర్ల ఎస్సీ పాలెం, బొడిచెర్ల బీసీ కాలనీ, శివరాంపురం, అమ్మవారిపల్లె, మాల్యవంతునిపాడు,మాల్యవంతునిపాడు ఎస్సీపాలెం, మిట్టమీదిపల్లె ఎస్సీకాలనీ, ఎస్టీ కాలనీ, తిప్పాయపాలెం గ్రామాల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీఐఐసి చైర్మన్ జంకే వెంకట రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ఆయా గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న పాలనలో అందించిన మంచిని వివరించారు.అనంతరం ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును,ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు.అబద్దాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే వాడిని కానని మంచి చేస్తానని నమ్మకం ఉంటేనే ఆశీర్వదించమని ఎమ్మెల్యే అన్నా తెలిపారు. నా 15 ఏళ్ళ రాజకీయ పాలనలో ఎలాంటి అవినీతి, ఆరోపణలకు పాల్పడలేదన్నారు. కావున రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మంచి చేసే ప్రభుత్వాన్ని... మంచికి సహకారం అందిస్తే మీ సేవకునిగా పనిచేసి మీ నమ్మకాన్ని నిలబెడుతానని ఎమ్మెల్యే అన్నా తెలిపారు. మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో చరిత్ర సృష్టించి పేదలకు

2లో

## సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ జగనన్నే రావాలి

- జగనన్న ప్రభుత్వంలోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి
- గిద్దలూరు వైఎస్సార్సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే కుందూరు



అగ్ని న్యూస్, బేస్తవారిపేట: సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ జగనన్నే రావాలని గిద్దలూరు వైఎస్సార్సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి తెలిపారు. వరుసగా 2వ రోజు బేస్తవారిపేట మండలంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమయ్యాయని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గా మీ నాగార్జునను ,ఎంపీ అభ్యర్థి గా చెవిరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెల్లగట్ల గ్రామంలో తాటిపర్తి సతీమణి ప్రచారం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండలం తెల్లగట్ల గ్రామంలో శనివారం తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్యసీమ చౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గా చంద్రశేఖర్ ను, ఎంపీ గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. వారు గడప గడపకు తిరుగుతు ఫ్యాన్ గుర్తుకి ఓటు వెయాలని, వైఎస్. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని,ఎంపీ అభ్యర్ది చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒక ఓటు, తాటిపర్తి చంద్రశేఖర్ కు ఒక ఓటు వెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth
05 ఆదివారం , మే 2024

## వాగుమడుగులో ఇంటింటికి మన కందుల ప్రచార కార్యక్రమం

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలంలోని వాగుమడుగు గ్రామంలో ఇంటింటికి మన కందుల ప్రజాగళం మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి కుమార్తె కందుల నందిని రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా వారు ప్రతిఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల తెలుగుదేశం నాయకులు వాగుమడుగు గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## మీ సేవకునిగా పని చేస్తా... ఓటు వేసి ఆశీర్వదించండి

**మొదటి పేజి తరువాయి**

వెన్నుదన్నుగా నిలిచినట్లు చెప్పారు. జగనన్న పాలనలో మహిళలకు ఆర్థిక భరోసాతో పాటు అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత కల్పించి గుర్తింపునిచ్చినట్లు పేర్కొన్నారు. జగనన్న సీఎంగా ఉంటేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించుకుని నిర్ణయం తీసుకోవాల న్నారు. ముందుగా ఆయా గ్రామాల్లోని పలువురు వైసీపీ నాయకులు, పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు,వైసీపీ ప్రజా ప్రతినిధులు, వైసీపీ కుటుంబ సభ్యులు,మార్కాపురం మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను అధిక మెజార్టీ తో గెలిపించండి



అగ్ని న్యూస్,పుల్లలచెరువు: నియోజకవర్గ టిడిపి అభ్యర్థి అయిన తనను,ఎంపీ అభ్యర్థి అయిన మాగుంట శ్రీనివాసరెడ్డిని అధిక మెజార్టీ తో గెలిపించాలని నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గూడూరు ఎరిక్షన్ బాబు కోరారు. శనివారం మండలంలోని రంగన్నపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చైతన్య రథంపై గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్రలకు గ్రామస్తులు హారతులు, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.

## సైకిల్ గుర్తుకు ఓటు వేసి నాన్నను గెలిపించండి

**- డాక్టర్ గూదూరి చెల్సియా, అజిత్**



అగ్ని న్యూస్,పెద్దారవీడు: సైకిల్ గుర్తుకు ఓటు వేసి నాన్నను గెలిపించాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా కుమారుడు అజిత్ లు కోరారు. మండలంలోని కలనూతల,గుండంచర్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు వాల్మీకి సాధికార సమితి జిల్లా అధ్యక్షురాలు నల్లబోతుల రమాదేవి ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ 6 పధకాలను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా, తమ తండ్రి ఎరిక్షన్ బాబు ఎమ్మెల్యే గా, మాగుంట శ్రీనివాస రెడ్డి ఎంపీగా చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బూదాల

**- నేనున్నాను ఆదరించండి అభివృద్ధి చేస్తా అంటున్న అజితమ్మ**



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గంలో త్రిముఖ పోటీ తప్పదు అన్న రీతిలో మూడు పార్టీల మధ్య పోరు రసవత్తరంగా మారింది. ఆత్మీయత ఆలంబనగా తాటిపర్తి సూపర్ సిక్స్ పథకాలతో గూదూరి సానుభూతి ప్రధాన అస్త్రంగా బూదాల బరిలో నిలిచారు. ఓ అభ్యర్థి మూడేళ్లుగా నియోజకవర్గంలో పర్యటన చేస్తూ తన బలం నిరూపించుకుంటుంటే బాధ్యతలు స్వీకరించిన ఆనతి కాలంలోనే తాటిపర్తి ఆత్మీయత ప్రజల మన్ననలను పొంది ఉన్నారు. మరో వైపు చివరి నిమిషంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బూదాల అజితారావు తనమార్కు రాజకీయాలను చూపుతున్నారు. రెండు మార్లు నియోజకవర్గంలో తెదేపా తరుపున ఓటమి చెందానని ఒక్కసారి తనను ఆదరిస్తే నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నిలుపుతామని ఆమె తెలియజేస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ఆమెకు గుర్తింపు ఉండటం ఐదు మండలాల్లో ఓటు బ్యాంకు కలిగి ఉండడంతో ఆమె బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కాంగ్రెస్ లోకి వలసలు అధికమయ్యాయి. ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున అజితారావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. నేటి వరకు ప్రధానంగా పోటీ కూటమి, వైకాపాల మధ్య ఉంటుందని ఊహిస్తున్న సమయంలో అజితారావు రాక ఇరు పార్టీలకు దెబ్బ తగిలే విధంగా ఉంది. గతంలో ఆమె సుమారు 60 వేలపై చిలుకు ఓట్లను పొంది ఉన్నారు. గ్రామస్థాయిలో ఆమెకు బలం అధికంగా ఉండడంతో మే 13న జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోలయ్యే ఓట్లు ఏ పార్టీకి గండి పడుతుందో వేచి చూడాలి. నియోజకవర్గంలో అజితారావు రాక పార్టీలకు ఇబ్బందికరంగా మారింది. ఆమె ద్వారా నమోదయ్యే ఓట్లు తప్పనిసరిగా ప్రధాన పార్టీలకు మాత్రం గండిపడడం ఖాయం. మరి కాంగ్రెస్ ఓట్లు ఏ పార్టీని ఇబ్బందులకు గురిచేస్తాయో వేచి చూడాలి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రిజర్వేషన్ రద్దు చేస్తామంటున్న బీజేపీకి కొమ్ము కాస్తారా?

- టీడీపీ కి ముస్లింలను ఓటు అడిగే హక్కు లేదు
- వైసీపీ మైనార్టీ కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకువచ్చిన 4 శాతం రిజర్వేషన్ విధానాన్ని తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని ప్రకటించిన బీజేపీకి కొమ్ము కాసే టిడిపి మైనార్టీ సోదరులు ఆత్మపరిశీలన చేసుకోవాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అన్నారు. శనివారం సాయంత్రం ఆయన తన కార్యలయంలో మాట్లాడుతూ చంద్రబాబు ఐదేళ్ళ పాలనలో ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ఒక్క మంత్రి కానీ,ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కూడా లేరన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి చంద్రబాబు బడ్జెట్‌లో కేవలం రూ.1000 కోట్లు కేటాయిస్తే,సీఎం జగన్ ప్రభుత్వం 2021-22 బడ్జెట్ లో రూ.3,122 కోట్లు. 2022-23లో రూ.3,662 కోట్లు. 2023-24లో రూ.4,203 కోట్లు కేటాయించారని వివరించారు.టీడీపీ ప్రభుత్వం లోగుంటూరు లో జరిగిన నారా హమారా సభలో తమ హక్కుల కోసం ముస్లిం ప్రజలు ప్రశ్నిస్తే వారిపై దేశ ద్రోహం కేసు బనాయించిన ఘనుడు చంద్రబాబు అన్నారుబీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీ కి ముస్లింలను ఓటు అడిగే హక్కు లేదని తెలిపారు. అందుకే ఆంధ్రప్రదేశ్ లో ముస్లిం సోదర,సోదరిమణులు వైసీపీకి ఓటు వెయ్యాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సయ్యద్. గఫార్, సయ్యద్.ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## ఆచరణ సాధ్యంగ 2.0 మ్యానిఫెస్టో లక్ష్యం

- ప్రచార కార్యక్రమంలో కుందూరు నాగార్జున రెడ్డి సోదరి పద్మ

అగ్ని న్యూస్, గిద్దలూరు: ఆచరణకు సాధ్యమయ్యేలా పేద ప్రజలు మరింత లబ్ధి పొందేలా, ఆత్మగౌరవంతో స్వయం ఉపాధి కల్పించుకోగలిగేలా చేయడమే జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు 2.0,మ్యానిఫెస్టో లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోదరి పద్మ తెలిపారు. శనివారం సాయంత్రం 19,20 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా సోదరి పద్మ కు వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సోదరి పద్మ మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాల వల్ల ప్రతి పేద నిరుపేద కుటుంబము లోని చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరు లబ్ధి పొందారని, ప్రతి కుటుంబంలోని మహిళను లక్షాధికారిగా చూడాలన్న జగన్ అన్న సంకల్పానికి నిదర్శనం నవరత్నాలు అని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి జగనన్నను గెలిపించుకుందామని కోరారు. ఇప్పుడు అమలవుతున్న పథకాలే మరింత మెరుగ్గా ప్రజలకు లబ్ధి పొందేలా జగనన్న మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందని, అందులోనూ ఆచరణకు సాధ్యమయ్యే పథకాలను మేనిఫెస్టోలో చూపించడం జరిగిందని, అది గ్రహించి జగనన్నకు తోడుగా నిలవాలని అంతేకాకుండా టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలియజేశారు .అది మన రాష్ట్రము ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ పథకాన్ని అమలు చేయలేని పరిస్థితి ఇప్పటికే ఆర్థికంగా బలంగా ఉన్న కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో ఈ పథకం ప్రవేశపెట్టడంవల్ల రెండు రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బ తినడమే కాకుండా రోజు వారి కూలి చేసుకునే ఆటో, టాక్సీ, లాంటి ప్రైవేట్ ట్రావెల్స్ వారు ఎన్నో రకాలుగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కుటుంబాన్ని కూడా పోషించుకోలేని పరిస్థితుల్లో ధర్నాలు కూడా చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే పరిస్థితిలో ఉన్న పరిస్థితిని మనమందరం నిత్యం వార్తల్లో చూస్తూనే ఉన్నామని తెలిపారు అలా చేయడం వల్ల రాష్ట్ర అభివృద్ధి ఆర్థికంగా వెనకబడడమే కాకుండా జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కూడా కుంటు పడే అవకాశం ఉందని, అంతేకాకుండా ఇంటి వద్దే పెన్షన్ తీసుకునే విధానం కానీ, రైతు భరోసా కానీ, వాహన మిత్ర కానీ, నాడు నేడు కింద బడులు, ఆసుపత్రులు నూతనముగా మార్చుకోవడం గానీ, కొన్ని లక్షల మందికి వాలంటరీ వ్యవస్థ ద్వారా, గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థల ద్వారా ఉపాధిని కల్పించిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని, ఇలా చెప్పుకుంటూపోతే జగనన్న ప్రవేశ పెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు,దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా నిలిచేలా చేశాయని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెలే అభ్యర్థిగా కుందురు నాగార్జున రెడ్డి ని, ఎంపి అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆశీర్వదించి , రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మే 13 న గెలిపించి,అభివృద్ధిని కొనసాగించేలా చేయాలని తెలియజేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో వార్డులోని ముఖ్య వైసీపీ నాయకులు పాలుగుల్ల నరసింహారెడ్డి, పాలుగుల్ల తిరుపతిరెడ్డి, పాలక వీటి బాల చెన్నయ్య, కౌన్సిలర్ లు గోన రంజిత్, శ్రీరాములు, కార్యకర్తలు మహిళా ప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.

# తిరుపతిపల్లెలో కుందూరు సతీమణి ప్రచారం



అగ్ని న్యూస్, గిద్దలూరు:
మండలంలోని పొదిలికొండపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని తిరుపతిపల్లె గ్రామంలో వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా పొదిలి కొండపల్లి గ్రామ పంచాయతీ లోని ప్రతి గడపకు వెళ్లి ప్రతి గడపకు వచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని,ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కుందూరు నాగార్జున రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని పొదిలికుంటపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను ఇస్తూ సంక్షేమ పథకాలు వివరిస్తూ జగన్ మళ్ళీ సీఎం చేసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కడప లక్ష్మీ, మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ కన్వీనర్లు రాజీనామా చేసిన వాలంటీర్లు గృహ సారథులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)